


## ఆచార్య కౌండిల్య

నస్యం పక్వతరంగా అన్నారు పెద్దలు. కాని, కొందరు పక్వం, దాన్ని స్మరించ కుండా ఉండడం మంచిది—సుద్దులు ఖరాబు చేస్తుందనీ- పరిశుభ్రతకు భంగం కల్గిస్తుందనీ- అంటారు.

మా తాతగారు నస్యం విపరీతంగా పీల్చే వారు. ఆయనొక్కసారి 'ఇది మీ కెలా అల వాటయింది?' అని అడిగితే ఆయన చెప్పిన దిది: ఆయన చిన్నతనంలో, జరిగిందిట ఈ సంఘటన. వారూ, వారి తాతగారూ, ఏదో ఒక పల్లెటూరికి ప్రయాణమయ్యారట. ఆ రోజుల్లో ప్రయాణసౌకర్యాలంతేవు గనుక, కాస్త స్తోమతా, హుందాగలవారు గుర్రంమీదో, బండిమీదో ప్రయాణం చేసే వారు. అదీ ఇదీ లేనివారికి, కాలినడకతప్ప గత్యంతరంలేదు. అందుచేత ఈ తాతా మనుమ లిద్దరూ కాలినడకనే ప్రయాణం సాగించారట. అది శీతాకాలం కావడంచేత మార్గంలో ఎండబాధ లేదుగాని, కాస్త చలి బాధ మాత్రం ఉందిట. అలాగే ఇద్దరూ కొంతదూరం వెళ్లాక, ఒక ఊరి ముందర గుర్రంమీద వస్తున్న తాసీల్దారొకా యన వీళ్ళకి ఎదురయాడట. అయినా వీళ్ళాయన్నేమీ పలుకరించలేదుట. ఆయనే గుర్రాన్ని ఆపి, 'శాస్త్రిల్లుగారూ!' అని పిలిచాడుట. వెంటనే ఇద్దరూ ఆగిపోయారట. కారణం — ఆయన వేషభూషలు చూస్తే ఏ తహసీల్దారో అని అనిపించిందిట. దాంతో ఆయన పలుకరించగానే ఇద్దరూ నిలబడిపోయారట.

కొంతసేపాయన అటూ ఇటూ చూచి, ఆలోచించి, 'శాస్త్రిలుగారూ కొంచెం నస్యం ఉంటే ఇప్పించండి!' అన్నారట. ఆ రోజుల్లో తాసిల్దారంతవాడు, ఒక పేద బ్రాహ్మడిని నస్యం అడిగితే ఎలా లేదన డం?...అందుకని ఆయన ఆలోచించారట కాసేపు నస్యం పీల్చే అలవాటు లేకపోయి నాన. కాని, తాసిల్దారుగారి దీనావస్థచూసి లేదనడానికి కాయనకు మనసొప్పలేదట.

అందుకని 'ఇట్లాగుండండి; ఆ చెట్టుక్రింద మాటా ముచ్చట్లు పెట్టి ఇలా బహిర్భూమికని బయల్దేరాము. మీ రిక్కడే ఉండండి. నేను వెళ్ళి తీసుకువస్తాను' అని చెప్పి తాతగారు మాత్రం అలావెళ్ళి అక్కడ గొల్ల కాన కొకడుంటే వాణ్ణి అడిగి చూశారట. కాని వాడు 'లేదుసామీ!' అన్నాడట. ఇక ఆయనకేం చెయ్యడానికి పాలుపోక తాసి ల్దారు గారికి లేదని చెప్పలేక, బాగా ఎండిన గొబ్బి ఎరువు తీసుకొని చేతితో మెత్తగా చూర్ణంచేసి దానిని తీసుకొనివచ్చి తాసి ల్దారుగారికి ఇచ్చారట!!

ఎప్పట్నించో రెండు ముక్కులూ బిగు సుకుపోయి ఉన్నాయి తాసిల్దారుగారికి.



అందులో అది శీతాకాలం కావడాన ఇంకా కొంచెం బిగుసుకున్నాయి ఆయన ముక్కులు! దాంతో ఎప్పుడెప్పుడు ముక్కు ముడుం పీలుద్దామా అన్న ఆత్రంలో ఉన్నా రాయన! ఇక నేం! ఈయన సొట్టు చేతికం దించేసరికి, ఆయన సొముక్కు సొక్కిపట్టి 'గర్ర!' మని పీల్చి అమ్మయ్య!' అనుకుని అమాంతం గుర్రందిగి శాస్త్రిలు గారికి సాష్టాంగ నమస్కారం పెట్టాడట ఆ అడవిలో అడగ్గానే ముక్కుపొడుం ముక్కు కందించినందుకు!

అంతటితో ఆగలేదు తాసిల్దారుగారు. మళ్ళీ అక్కడ [illegible] మనసుకు

కారణాలు విచారించి, ఆ పూట భోజనం పెట్టి శాలువా కొంత శాస్త్రిలుగారి స్నేహం చేసి వెళ్ళాడట! తర్వాత శాస్త్రిలుగారు ఆ పూర్తి పొగాకు తీసుకువచ్చి, బాగా నస్యం తయారుచేసి, తాసిల్దారుగారికిచ్చి ఇంటికి సాగనంపారట.

ఆ తర్వాత మా తాతగారు యుక్తవయ స్సొచ్చాక పొడుం పీల్చడం అభ్యాసం చేశా రట. ఎందుకనీ? నస్యం మాన్యం సంపాదించి పెట్టింది గనుక అందుకని! ఆ భూమే నస్యపు మాన్యంగా ప్రసిద్ధికెక్కింది, ఆ తర్వాత అన్ని మాన్యాలతో పాటు నశించింది.

* * *

అవధాన్లుగారు వేదంలో ఎంత పండితులో నస్యం తయారు చెయ్యడంలోనూ, పీల్చడం లోనూ అంత పండితులు. మామూలు పొగాకు పొడుం చెయ్యడానికి ఒకరోజు పట్టేది. కాని పీల్చడానికి కాయనకు అర రోజు పాటేది కాదు. మరి ఆయన కీ పాండిత్యంలో తల ఎంత పండిపోయిందో ఊహించవచ్చని



లేదు. ఆయనంత చక్కగా శ్రద్ధగా నస్యం తయారుచేసి, పదిమందినీ ఆకర్షించేవారు. 'పీల్చితే- అవధాన్లుగారి పొడుమే పీల్చాలి, వింటే - నారాయణదాసుగారి హరికథే వినాలి!' అనేవారు. దాన్నిబట్టి ఆయన పాండితీగరిమ ఎంతటిదో మీరే ఊహించండి!

ఒకసారి అవధాన్లుగారు ఉదయాన్నే లేచి స్నానం చేసి, విభూతిరేఖలు తీర్చి, కుంకుమ బొట్టు నొసట పెట్టుకోబోతున్నారు. ఆ సమయంలో సుబ్బారావు, పంచాంగం చూపించుకోడానికి పాకిట్లో కొచ్చి కేకేశాడు. ఎవరోవచ్చారుగదా అన్న ధ్యాసలో పాకిట్లో కొచ్చారు అవధాన్లుగారు. అతనేదో మాటల్లోకి దించాడు. తర్వాత తన విషయం చెప్పాడు. వార్ని తనయింటికి వారసాల చేయించడానికి తీసుకువెళ్లాడు. అవధాన్లు గారు అచ్చటి కార్యక్రమంలో నిమగ్నమై నారు. కొంతసేపయాక అవధాన్లుగారు కుండుగుడ్డతో ముక్కు తుడుచుకున్నారు. కుండుగుడ్డనిండా ఎర్రగా మరక అయింది. ఏమిటాఅని ఆశ్చర్యపోయారు. కాని అచటి నుంచి లేచి వెళ్ళడానికి వీలులేదు గనుక అలాగే ఆ కార్యక్రమంలో ఉండిపోయారు. కాని ముక్కుపొడుం పీల్చడానికి అవకాశం చిక్కలేదు. ఎందుచేతనంటే ముక్కులోంచి

తగ్గం పట్టించుకోగా! మరి పాపం పిలా పీలా పోయి!......పిల్లకపోతే మరి బతికి పోయింది పడుతూండేది. అక్కడాయనకేం చేయను న్నా లో కూడా శరీర స్థితిలో నష్టాలు అవ ధానుల్లగారు.

ఏం కాలేదేం! అని కూ రి చేయం చారు. నస్యా రాసివ్వన సంభావన తీసుకొని సంతోషంగా ఇల్లు చేరారు. వెంటనే వైద్యుడి ఇంటికి వెళ్ళి సంగతి చెప్పారు. ముక్కు చీది చూపించారు. నుడ్డు తెన మరక కూడా ఆయన చూశారు. అది ఏమిటో ఎంతకూ బోధపడలేదా వైద్యుడికి. ఆఖరికి ఆయన

# నస్యం


ముక్కు పక్రంగా గడుక్కు రమ్మన్నా రట. అలాగే చేశారాయన. తర్వాత ముక్కు చీది ఏదీ కనిపించలేదట.

అవధానుల్లగారు, అప్పుడు గబగబా అద్దం ముందుకు వెళ్ళి ముఖం చూసుకున్నారట. వెంటనే తామనుకొన్న పిల్లి ఉన్నట్టు ముక్కు పాపం కాదని, సంకుడు అని తెల్సుకున్నారట! కాని అవధానుల్లగారు, గోరు ఎప్పుడు పెట్టినా, అవధాన్లుగారు సందుడు పెట్టారన్న మాట! చూడండి; నస్యం ఎంత పని చేయగలదో!...

నస్యం అలవాటుగా పీల్చేవాళ్ళు ఒక్క నిమిషం చూసిస్తే—అది ఎంత కల్పించు కొంటుందో—ఎన్ని అవకతవక పనులు చేయ గలదో అవధాన్లుగారే అందరికీ ప్రత్యక్ష సాక్ష్యం!

కాబట్టి 'నస్యం పత్రిగరం నరా ల అ కరం!' అన్న మాటని మాత్రమే తీసుకుని పుంగాని వదిలేద్దాం. ★


తెలుసుకొని బాగుపడండి





సాంసారిక సుఖాలు అనుభవించుచు గూడ, గర్భము రాకుండుటకుగాను అనేక దేశాలలోని ప్రముఖ శాస్త్రజ్ఞులు కనిపెట్టిన నవీన శాస్త్ర 60 మార్గాలు "సంతానం" అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనప్పుడు గర్భం రాకుండా చేసే 60 మార్గాలు, సుఖ ప్రసవానికి గర్భిణీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిబిడ్డలను పుష్టిగా, ఆరోగ్యంగా ఎక్కువ ఖర్చు లేకుండ పెంచే మార్గాలు బొమ్మలతో సహా ఉన్నాయి. సంసార సమస్యలు తీర్చుటానికి ఆధారపడదగిన పుస్తకరాజము. ఈ అద్భుతగ్రంథాన్ని మీరు చదివితీరాలి. రచన: వి. యస్. మూర్తి, ఎం. ఏ., వెల రు 3-50. పోస్టుఖర్చులు ఉచితం. "మూర్తి & వినాయకం" 88, పీటర్సు రోడ్, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాస్తే వెంటనే మీకు వి. పి. పోస్టుద్వారా పంపబడును.

SWASTIK

నొప్పిని వెంటనే పోగొట్టుకోండి

స్లోన్స్ బామ్ వాడండి




• కీళ్ళ నొప్పులు • నడుము నొప్పి • బెణుకులకు